ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 20.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో విద్యారంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

2. సరస్వతి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.

3. రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పాలనను లేకుండా చేసింది తామే అని, అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.

4. జన గణనలో కుల గణన మినహాయించేలా ఆదేశాలు ఇవ్వాలన్న పిల్‌ను సుప్రీంకోర్టు ఈరోజు కొట్టివేసింది.

------------------------------

**భట్టి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో భారీ పెట్టుబడులతో పాటు.. మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం కోరారు. సాస్కీ పథకం కింద 5వేల కోట్ల రూపాయల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని భట్టి విక్రమార్క కేంద్రమంత్రిని కోరారు. 2025-26

ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే 4వేల 208 కోట్ల రూపాయలు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు.

**డెస్క్**

----------------------------------

**సరస్వతి అంత్య పుష్కరాలు**

సరస్వతి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈరోజు వరంగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి భద్రకాళీ అమ్మావారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ......

**బైట్ - మంత్రి కొండా సురేఖ**

**పీటీసీ – వరంగల్**

--------------------------------

**వాకిటి శ్రీహరి**

రానున్న రోజుల్లో మక్తల్ ప్రాంతం తెలంగాణ కోనసీమగా మారనుందని పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. నారాయణపేట జిల్లా ఉట్కూర్ లో కొనసాగుతున్న మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

**బైట్ – వాకిటి శ్రీహరి**

**పీటీసీ – మహబూబ్ నగర్**

--------------------------------------

**బండి సంజయ్**

బీజేపీలో ప్రతిఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేయడం బీజేపీ కార్యకర్తలకే సాధ్యమన్నారు. తాను ఎలాంటి వాడినో కార్యకర్తలకు తెలుసన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల వచ్చిన ఆరోపణల నేపథ్యంలో చట్టంపై గౌరవంతోనే, విచారణకు సహకరించాలన్న ఉద్దేశ్యంతోనే తన కుమారుడిని తాను పోలీసులకు అప్పగించానన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పాలనను లేకుండా చేసింది తామే అని, అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

డెస్క్

--------------------------------

**కేబినెట్**

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది. తొలుత ఈనెల 21న నిర్వహించనున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసినా.. అదేరోజు సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నందున 23వ తేదీకి మంత్రిమండలి సమావేశాన్ని మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండోదశ ఇందిరమ్మ ఇళ్ల పథకం జూన్ 2 నుంచి ప్రారంభం కానుండటంతో.. లబ్ధిదారుల ఎంపికలో విధివిధానాలు, మార్పులపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. భూముల విలువల్లో సవరణ, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగులు, పింఛనుదారుల ఆరోగ్య కార్డులు, ఉద్యోగ నియామకాలు, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ, జర్నలిస్టుల ఇళ్లస్థలాల అంశాలను చర్చించే అవకాశాలున్నాయి.

డెస్క్

-------------------------------

**సుప్రీంకోర్టు**

జన గణనలో కుల గణన మినహాయించేలా ఆదేశాలు ఇవ్వాలన్న పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఏజెన్సీలు కులగణన సమాచారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పిల్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం... పిటిషన్ కొట్టివేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. జనగణన కుల ప్రాతిపదికన ఉండాలా? వద్దా? అనేది విధానపరమైన నిర్ణయమని, వెనుకబడిన తరగతుల జనాభా ఎంత ఉందో ప్రభుత్వం తెలుసుకోవాలి కదా ప్రశ్నించింది.

**డెస్క్**

----------------------------------

**రాజన్న సిరిసిల్ల - బైట్**

అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇచ్చినందున లబ్ధిదారులు వారికి అవసరమైన సరుకులు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... లక్ష్మీరాజం, శిశు, సంక్షేమ శాఖ అధికారి**

**పిటిసి - రాజన్న సిరిసిల్ల**

----------------------------------

**పెన్షనర్ల వినతి**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు జారీ చేయనున్న కొత్త హెల్త్ కార్డులకు సంబంధించి ఇప్పుడు కొనసాగుతున్న వివరాలనే పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వ పెంఛన్ దారుల కార్యచరణ సమితి చైర్మన్ లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ కోరారు. ఈ పథకం ఇప్పటికే కొనసాగుతున్నందున ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలనే అప్ డేట్ చేయడం వల్ల వ్యయ ప్రయాసలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పెన్షనర్ల వయోబారం కారణంగా కొత్తగా వివరాలు ఇచ్చేందుకు అధికారుల చుట్టు తిరగడం ఇబ్బంది అని అన్నారు.

**డెస్క్**

---------------------------------------

**జీవన్ రెడ్డి**

జగిత్యాల జిల్లాలో గురుకుల పాఠశాలలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌లకు శాశ్వత భవనాలు నిర్మించి తగిన భూములు కేటాయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

**పీటీసీ - జగిత్యాల**

-----------------------------------

**NPDCL-RS**

రాజన్న సిరిసిల్ల జిల్లా సహకార విద్యుత్ సరఫరా సంఘం పంపిణీ బాధ్యతలను ఎన్పీడీసీఎల్ సర్కిల్‌గా అప్పగిస్తూ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 1 నుంచి జరిగిన తాత్కాలిక విలీనంపై వచ్చిన 12 వందల 11 అభ్యంతరాలను పరిశీలించిన ఈఆర్సీ, 42 పేజీల నివేదికతో ఈ వివరణ ఇచ్చింది. అయితే సెస్ పాలకవర్గం న్యాయస్థానంలో వేసిన కేసు ఇంకా కొనసాగుతోంది.

**PTC - RS**

------------------------------------

**పెద్దపల్లి - ఎస్ఐఆర్**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈరోజు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు అంశాలు వెల్లడించారు.

**పీటీసీ - పెద్దపల్లి**

------------------------------------

**చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. జనగామలో అమృత్ పథకంలో భాగంగా మురికి కాలువ పనులకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**పీటీసీ - యాదాద్రి**

------------------------------

**లక్ష్మీనరసింహస్వామి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొండపైన దుకాణాల వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్ల ద్వారా దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు నిరసన చేపట్టారు. "మన గుడి-మన వ్యాపారం" పేరుతో కొండపై కొబ్బరికాయలు అమ్ముతూ ఆందోళన నిర్వహించారు.

**పీటీసీ – యాదాద్రి**

-------------------------------------

**పోలీసుల తనిఖీలు**

కరీంనగర్ లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలు బంగారు ఆభరణాల షోరూంలు, లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జ్యువెలరీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హత గల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు.

**పీటీసీ - కరీంనగర్**

--------------------------------------

**విప్ విజయరమణ రావు**

రైతుల విషయంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు విజయరమణ రావు తెలిపారు. రైతులకు సంబంధించిన కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లలో పెద్దపల్లి నాలుగోవ స్థానంలో ఉందని గుర్తు చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు.

**పీటీసీ - పెద్దపల్లి**

--------------------------------

**పర్యాటక వారోత్సవాలు**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" వేడుకలలో భాగంగా జాకారం గ్రామంలో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను ములుగు జిల్లా కలెక్టర్ టోర్ఖడే హేమంత్ సహదేవరావు జెండా ఊపి ప్రారంభించారు.

**పీటీసీ - ములుగు**

-------------------------------------

**యువజన వారోత్సవాలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యువజన వారోత్సవాలలో భాగంగా జనగామ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మూడవరోజు యువ నాయకత్వ సదస్సు నిర్వహించారు. పెయింటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలను మినీ స్టేడియం ధర్మకంచలో నిర్వహించారు.

**పీటీసీ - జనగామ**

---------------------------------------